# అరుణోదయం

- యండవల్లి భ్రమర

సాయంత్రము అయిదుగంటలు అయినది, ఆఫీసులో వున్నవారు బద్ధకంగా కుర్చీలలోంచి లేస్తున్నారు. కొంతమంది యిళ్ళకి వెళ్ళాలని ఆరాటపడే వారుకొంతమంది ఎప్పుడు వుండేయిళ్ళే కదా అనినెమ్మదిగా బయటికి వచ్చేవారు అలానిఒక్కొక్కళ్లు వస్తున్నారు.

అప్పుడే ఆఫీసునుండి బయటకు వచ్చిన అరుణ బస్సుకోసము వచ్చి నిల్చుంది. అప్పుడే అటుగా వచ్చిన కిరణ్ అరుణ దగ్గరకి వచ్చి "అరుణా! కాసేపు పార్కుకువెడదామా" అన్నాడు అరుణకు మనసు బాగుండలేదు ఎప్పుడు వుండేఇల్లె కదా కాస్సేపు పార్కుకి వెళ్ళి కూర్చుందాము అనుకుంది సరే పద కిరణ్ వెడదాము అంది. అరుణ వచ్చి స్కూటర్‌మీద కూర్చున్నది. ఇద్దరుకల్సి పార్కుకువెళ్ళి ఎప్పుడు కూర్చునేచోట కర్చీఫ్‌లు పరచి ప్రక్కప్రక్కనే కూర్చున్నారు.

అరుణ ప్రకృతిని చూస్తూకూర్చుంది సూర్యుడు పశ్చిమ దిశకు మరలినాడు. సంధ్యాచీకటులు అలుముకుంటున్నాయి. పార్కులోని లైట్లతో చూడటానికిశోభాయమానంగా వుంది. పార్కు మొక్కలతో, పూలతో, మనుష్యుల సందడితో చిన్నపిల్లలఆటలతో, యువజంటలతో పార్కుఅందాలు విరజిమ్ముతున్నది. అరుణకి పార్కుకివస్తె మనస్సు ప్రశాంతముగా వుంటుంది. తనను తానే మర్చిపోతుంది ప్రకృతిని చూస్తూ.

అరుణ మాట్లాడకపోవటము చూసి కిరణ్ "అరుణా! రెండురోజులనుంచి ఆఫీసుకు రావటములేదే" అన్నాడు. "అమ్మకి వంట్లో బాగుండలేదు జ్వరము వస్తున్నది. అందువలన రాలేదు. ఇప్పుడుకొంచెము తగ్గిందిఅన్నది. అరుణకి వారంరోజుల క్రితము "కిరణ్ అడిగిన తమ వివాహ విషయము మనస్సులో మెదిలినది. కాని తను ఇంతవరకు ఏ సమాధానము చెప్పలేదు. ఇంతలో కిరణ్ అరుణా నేను అడిగిన సంగతిని గురించి ఏమి ఆలోచించావు" అని అడిగాడు. అరుణ కాస్సేపు మవునంగా

వున్నది. తర్వాత నెమ్మదిగాతలయెత్తి "నేను యింకా ఏమి నిర్ణయించుకో లేదుకిరణ్." అని అన్నది. కిరణ్ ముఖంలో ఒక్క నిముషం నిరాశ ప్రతి ఫలించింది. ఇద్దరూ కొంచెంసేపు కూర్చుని ఏవో ఆఫీసు విషయాలు మాట్లాడుకొన్నారు. ఒక అరగంట తర్వాత "కిరణ్! వెడదామా మందులు కొనాలి అని అరుణ అన్నది. సరేపద అని ఇద్దరూ లేచి బయటకు వచ్చారు.

ఇద్దరూ కలిసి మందులషాపుకు వెళ్ళి డాక్టరు స్లిప్‌లోరాసినమందు తీసుకుంది. బత్తాయిలు. కొన్ని యాపిల్ పండు కొన్నది. కిరణ్ తన స్కూటర్ మీద ఇంటివరకు డ్రాప్ చేస్తానన్నాడు. వద్దులే కిరణ్ అని అదిగో బస్సు వస్తూందిఅని బస్సురాగానే బస్సు ఎక్కింది, కిరణ్ అరుణ వెళ్ళిన తరువాత తను ఇంటికి వెళ్ళాడు.

ఇంటికి వచ్చిన అరుణ పండ్లు బుట్టలోపెట్టి తల్లి దగ్గరకు వచ్చింది. మందు బాటిల్ తల్లికిచ్చి డాక్టరుగారు వచ్చారా?అంది ఇప్పుడే వచ్చి వెళ్ళారు జ్వరము లేదని చెప్పారు అంది, కమలమ్మగారు. యిప్పుడు ఎందుకమ్మా మందు జ్వరముతగ్గినది కదా! బలానికి డాక్టరుగారు ఏదో రాసి యిచ్చారు అనుకో! యిప్పటికే జ్వరంతో చాలా డబ్బు అయింది" అన్నారు బాధపడుతు "ఫరవాలేదులే అమ్మా, శేఖర్‌కి ఉద్యోగము వచ్చిందంటే మన కష్టాలు తీరుతాయి" అంది, సరేలే లోపలికి వెళ్ళి కాఫీ తాగు" అని వంటింట్లో వునన్ని రేఖని పిలచి "రేఖా! అక్కకి కాఫీ యివ్వు" అంది అరుణ, రేఖా వంటింట్లోకి వచ్చారు అరుణ కాఫీ త్రాగి సాయంత్రానికి వంట చేసింది. ఈ లోపున రేఖ యిల్లుసర్ధిఊడ్చింది అరుణ బత్తాయిపండు రసము తీసి యాపిల్ ముక్కలుగా కోసుకువచ్చింది.

అరుణ మందు తీసుకుని తల్లిదగ్గరకు వచ్చి మందు యిచ్చి రసము త్రాగించింది."అమ్మా శేఖర్ ఎక్కడికి వెళ్ళాడు అని అడిగింది. బయట పని వున్నది అని వెళ్ళాడు వచ్చేటప్పటికి కొంచెం లేటు అవుతుంది అన్నాడు" అన్నాడు. అంది. ఏమి తోచక పుస్తకము చూస్తు కూర్చుంది.

ఆరోజే బి.ఎస్‌సి రిజల్ట్సువచ్చేరోజు హడావుడిగా షాపులోనికివెళ్ళి అందరూ పేపరుకోసము ఆత్రపడుతున్నారు వాళ్ళలోదూరి కష్టపడి పేపరు సంపాదించాడు తన నెంబరుకోసముచూశాడు. అందులో తన నంబర్ ముందరగానే కన్పించింది శేఖర్‌కు.

హడావుడిగా చేతిలోపేపరుతోలోపలికివచ్చిన శేఖర్‌ను చూసి విషయము గ్రహించింది. రిజల్ట్సు వచ్చాయి. శేఖర్ పాస్ అయ్యాడు అనుకుంది మారిజల్ట్సు వచ్చాయి నేను ఫస్టుక్లాసులో పాసు అయినాను అని శేఖర్ సంతోషంగా అన్నాడు.

కమలమ్మ గారికి చాలా సంతోషముగా వున్నది, ఇదేఅయనవుంటే ఎంత సంతో

షించేవారో అనుకున్నది "అన్నయ్యా మాకు స్వీట్స్ ఏవిరా" అంది. శేఖర్ తలగోక్కుంటూ మర్చిపోయాను. ఇప్పుడే తెస్తాను అని బజారు వెళ్లాడు

పావుగంటలో తిరిగివచ్చిన శేఖర్ స్వీట్సు తీసుకువచ్చి అందరికి పెట్టాడు, మీకు యింకోవార్త అని "మన వీధిలో సుజాతగారు భారతిగారు అని వున్నారు కదా, వాళ్ళపిల్లలకి ట్యూషన్ చెబుతున్నాను" అని చెప్పాడు,

ఎమ్ ఎస్.సిలో చేరు శేఖర్ ఎలాగు కష్టపడి చదివితే అయిపోతుంది"అన్నది కమలమ్మగారు,

ఇంతవరకు చాల్లె అరుణ ఏదయినా ఉద్యోగము చేస్తే అప్పుడు చదువుకుంటాడు, అంది.

శేఖర్ కి చదవాలనేవుంది కాని పరిస్థితులు బాగుండలేదు. అమ్మ చెప్పినట్టుగానే ఉద్యోగముచేస్తు చదువుకోవచ్చు అని అనుకున్నాడు.

"శేఖర్ యిప్పుడు ఈ ట్యూషన్ చెప్పడము ఎందుకు ఏదయినా జాబ్ కోసము ప్రయత్నము చేస్తే వస్తాయి కదా! అంది.

"మనకి అంత తేలిగ్గా ఉద్యోగాలు వస్తాయా" పోనీవస్తే అప్పుడే మానేయవచ్చు" అన్నాడు.

ఇంతలో రేఖఅక్కడికి వచ్చింది. "ఇవాళ భోజనాలుచేస్తారా లేకకబుర్లతో కడుపు నింపుకుంటారా" అంది.

"ముందు నీకుఅకలి వేస్తున్నట్టుంది. పదతల్లి" అన్నాడు.

అరుణ, శేఖర్, రేఖ ముగ్గురు భోజనాలు చేసివచ్చి పడుకున్నారు. కమలమ్మగారు రేఖ, శేఖర్ ముగ్గుర నిద్రపోయారు- అరుణకి మాత్రము నిద్రపట్టలేదు.

వారమురోజుల క్రితం తను కిరణ్ పార్కులో కూర్చున్నప్పుడు కిరణ్ అన్నమాటలే జ్ఞాపకానికి వస్తున్నాయి.

"అరుణా అమ్మకోడలికోసముఆరాటపడుతున్నది. యింట్లో కోడలు లక్ష్మిదేవిలా తిరుగుతూవుండాలి. రెండుసంబంధాలు వున్నాయి చూద్దాం రా అని అంది. ఎందుకమ్మా అంటూ వచ్చాను,

కానీ మొన్నమనసంగతి అమ్మకి చెప్పాను. మన పెళ్ళికి అవిడ సంతోషంగా అంగీకరించింది. నువ్వు తప్పకుండా మాయింటికి రావాలి అరుణా!" అన్నాడు. "కిరణ్!" ఇప్పుడుకాదు మరోసారి ఎప్పుడైన వస్తాను "కిరణ్"మన పెళ్ళిగురించి నాకు కొంచెమురోజులు టైముయియ్యి" మాయింటి దగ్గర పరిస్థితులు నీకు తెలుసుకదా! "అమ్మ నాన్న పోతే కష్టపడి నన్ను బి. ఏ. వరకు చెప్పించింది నా తర్వాత శేఖర్ కు ఉద్యోగమురావాలి. రేఖ చదువుకోవాలి శేఖర్ కు ఉద్యోగమువస్తే కొంతబాధ్యత తీరుతుంది. లేకపోతే యిప్పుడు నేను నా స్వార్థము చూసుకుని పెళ్ళిచేసుకుంటే వాళ్ళు కష్టపడవలసి వుంటుంది. అదికాదు, అరుణా! మనము పెళ్ళిచేసుకుంటే నీ జీతము వాళ్ళకేయివ్వు. నా జీతము మన ముగ్గురికీ చాలును. అమ్మ

ఈ విషయములో అభ్యంతరము పెట్టదు. అమ్మ మనసు నాకు బాగా తెలుసు అన్నాడు.

తను ఆరోజునుంచి కిరణ్‌కు ఏమీ సమాధానము చెప్పలేదు వాళ్ళ ఇంటికి రాలేదని కోపమువచ్చిందేమో! వంట్లో బాగుండలేదని అబద్ధము ఆడాను. కిరణ్ ఏమనుకున్నాడో ఆఫీసులో ఆయి కిరణ్ అంటే చాలామందికి అభిమానము కొందరికి కిరణ్‌ని చూసి ఈర్ష్యగా వుండేది. కిరణ్ ఎవరితోను పెద్దగా మాట్లాడడు. లంచ్ టైములో మేము కలసి మాట్లాడుకొనేటప్పుడు వాళ్ళకి కోపంగా వుండేది, వీరిలో "జ్యోతి అనే అమ్మాయి వుంది" తను అందమైనది అనుగర్వము బాగా డబ్బువున్నవాళ్ళు కాలక్షేపము కోసము జాబ్ చేస్తున్నది. ఎలాగైనా కిరణ్‌ను తను పెళ్ళిచేసుకోవాలి అనుకుంది, కిరణ్ ఒక్కసారన్న తనతో మాట్లాడకపోయేటప్పటికి బాధపడేది- తను కిరణ్‌తోకలసిఎక్కడకన్నా వెడితే ఆఫీసులోవాళ్ల రమ్మనగానే స్కూటర్ వెనకాల కూర్చుని వెళ్ళాలా సిగ్గు ఉండక్కర్లా అని వెనకనుంచి వ్యాఖ్యానించేవారు- వాళ్ళలో ఎవరిని పిలవలేదు అని కోపము- అదే వాళ్ళనిపిలిస్తే వెళ్ళటానికి సిద్ధంగా వుంటారు-

కాలచక్రములో నెలరోజులు గడిచాయి రేఖ కాలేజికి వెడుతున్నది. శేఖర్‌కు ఎంత ప్రయత్నము చేసినా ఉద్యోగమురాలేదు. కమలమ్మగారికి జ్వరం పూర్తితగ్గిపనులు చేసుకుంటున్నారు అప్పుడే అరుణ, రేఖ భోజనం చేసి రేఖకాలేజికి వెళ్లినది- అరుణ అఫీసుకు వచ్చింది. ఆఫీసులో కిరణ్ కన్పించలేదు. "ఎందువలనరా లేదో"అనుకున్నది. ఇంటి దగ్గర కమలమ్మగారు శేఖర్‌కు అన్నముపెట్టి తనుతింది శేఖర్ బయటకి వెళ్ళాడు- కమలమ్మగారు ఇల్లు సర్దివచ్చి పడుకున్నారు. ఆవిడ అరుణ పెళ్లివిషయాన్ని గురించిఆలోచిస్తున్నది అరుణకు పెళ్లిచేయాలని సంబంధములు చూస్తున్నారు. రెండు సంబంధాలు వస్తే వాళ్ళకి కట్నము చాలాలేదు. "ఇల్లు అమ్ముదాము అంటే అరుణ" యిల్లు మాత్రం అమ్మద్దు,నాకు "యిప్పుడేమి తొందర శేఖర్ ఉద్యోగమురాని" అంటుంది.

ఈ మధ్య రేఖకూడ నిరుత్సాహంగా వుంటున్నది "ఎక్కడ ఉద్యోగము రావటములేదు" ఇంక "ఎలగయిన ఇల్లు అమ్మి అరుణపెళ్లిచేసి మిగిలిందిబ్యాంకులో వేస్తే రేఖపెళ్లికి కొంతవరకు సరిపోతుంది" శేఖర్‌కు ఉద్యోగమువస్తే వాడికి చిన్నప్పటినుంచి అనుకుంటున్న సరళనిచ్చి చేయవచ్చు" అనుకుందిసరళ చాల నెమ్మదస్తురాలు. బి,యస్-సిలో చేరింది. చామనచాయలోవుంటుంది. ఒక విధమైన ఆకర్షణ అమెను చూడగానే కలుగుతుంది.

శేఖర్‌కు సరళంటే యిష్టమే. రేఖ సంగతి అంతగా దిగులులేదు. యింకా చదువుపూర్తికాలేదు. రేఖకు చదువు

మీద ఇంట్రస్టు ఎక్కువ ప్రతిక్లాసులో నూఫస్టుక్లాసు వస్తుంది. ఎవరిచేత ఒక మాటపడదు. తనని అనవసరంగా ఎవరన్నా అంటేఊరుకోదు. అరుణ రేఖా చాలావరకు ఒకేలాగావున్న మనస్తత్వాలు వేరు "అరుణ నెమ్మదస్తురాలు సామాన్యంగా ఏవిషయము పట్టించుకోదు రేఖది దుడుకు స్వభావం ఎవరు ఏమన్నవూరుకోదు"దానిచదువుకాగ నేదానిపెళ్లికిచేయవచ్చుఆనుకున్నారు. "కాలమేకలసివచ్చి ముగ్గురిపెళ్లిళ్ళు చేస్తే నా బాధ్యత తీరుతుంది. "వీళ్ళకి పెళ్ళిళ్ళుచేసినట్టు"ఆవిడ ఎప్పుడు కలలు కంటుంది . ఆఆలోచన వస్తే ఆవిడ మనస్సుతేలిక అయినట్టు అనిపించింది

సాయంత్రంవాళ్ళు వచ్చేవేళకి వంట పూర్తిచేసింది, రేఖకాలేజినుంచి ఇంటికి వచ్చి బట్టలు మార్చుకుని మొహము కడుక్కొని బొట్టుపెట్టుకుని టిఫిన్‌చేసింది కూర్చుని చదవుకుంటున్నది. శేఖర్ వచ్చి టిఫినుచేసి కొంచెము సేపు ఆగి మరల బయటకి వెళ్ళాడు. వాడికిక్షణము తీరిక ఉండటములేదు. ఉద్యోగము కోసము చాలచోట్ల ప్రయత్నముచేశాడు ఎక్కడ రావటములేదు అనుకున్నారు.

అరుణ అప్పుడే ఆఫీసునుండిఇంటికి వచ్చి మొహము కడుక్కొని టిఫిన్.కాపి అయినాక ఏదో పుస్తకము చూస్తుకూర్చున్నది. పుస్తకముమీద ధ్యాసపోయింది. లేచి మొక్కల దగ్గరకు వచ్చింది, మొక్కలకు నీరుపోసి కనకాంబరము జాజిపూలు. మరువం తోటి మాలకట్టింది అరుణకి పూలు అంటేబాగా యిష్టం. అందుకని వాళ్ళ పెరడులో పూలమొక్కలు కూరలు ఆకుకూరల మొక్కలుపెంచింది సాయంకాలము వేళమొక్కలతో కొంత సేపు సైము గడుపుతుంది దేముడికికొంత మాలవేసి మిగిలినది ఇద్దరూ పెట్టుకున్నారు.

యధాలాపంగా బయటనుంచి వచ్చి కూర్చొన్న శేఖర్‌ను చూసి బాధపడింది. శేఖర్ తనలో "ఎక్కడా జాబ్ దొరకటములేదు. చాలాచోట్ల ట్రైచేసినా ఫలితం శూన్యం, నాకు జాబ్‌వస్తేకానీఅక్క పెళ్ళికి ఒప్పుకోదు-ఎక్కడికి వెళ్ళిన రికమండేషన్‌లు లేదా మనీ అన్నాఉండాలి. రెండు లేకపోయేటప్పటికీ జాబ్ శూన్యము. ఎక్కడన్నా వెకెన్సీఉందని వెడితే అక్కడ "నో వెకెన్సీ"అంటారు పోనీ షాపుపెడదామంటే దానికి కొంత డబ్బయినా వుండాలి. జాబ్ సంపాదించాలనే ఆలోచనలు వస్తున్నాయి తను చదువుకొనేటప్పుడు ఎన్నో ఆశయాలు ఊహాలూఉండేవి- కానీ ఇప్పటి పరిస్థితులనుబట్టి అవి నెరవేరతాయనే "ఆశ" లేదు!

కమలమ్మగారు వచ్చి అరుణ,శేఖర్ రేఖని భోజనానికి రమ్మని పిలిచారు-నలుగురూ భోజనము చేసి వచ్చి పడుకున్నారు.

శేఖర్‌కు నిద్రరావటములేదు. ఉద్యోగం గురించి ఆలోచనలో ఉన్నాడు: అరుణకు నిద్దరరావడంలేదు. తను కిరన్ గురించి ఆలోచనలతోఉంది.

* * *

"గుడ్‌మార్నింగ్‌సార్" అన్నమధుర స్వరమువిని కళ్ళుతెరిచాడు. ఎదురుగా నవ్వుతూ అరుణ నిలబడిఉంది. అంతకు ముందే స్నానంచేసి నల్లటి పొడవయిన జుట్టును జడవేసుకొని ఎదురుగా ప్రభాత సమయమున హిమబిందువులా మెరిసి పోతున్నట్లు ఉన్న రుణనుచూసిమళ్ళా ముసుగుపెట్టుకున్నాడు.

"ఏయ్ కిరణ్ లే!"అంటూ దగ్గరకు వచ్చిలేపబోయింది. వెంటనే కిరణ్‌చేయి పట్టుకుని లాగాడు. వచ్చి కిరణ్‌మీద పడింది-

"ఉండు కిరణ్ అంటూ వదుల్చుకోబోయింది।

"ఉఁహూ ఇప్పుడు నిన్ను చూస్తుంటే ...." అని ఆపేసాడు.

"ఉఁ చూస్తుంటే...." చెప్పు అని అంది.

యిప్పుడుకాదులే! తరువాతచెబుతాను అన్నాడు. కిరణ్ అదిగో "అత్తయ్య వస్తున్నారు" అంది. కిరణ్ వదలగానే యివతలకివచ్చింది- అమ్మదొంగ అబద్ధముఆడావా!ఉండునీపనిచెబుతానుఅంటూ లేచాడు- అరుణ కాఫీ చల్లారిపోతున్నది అని వంటింటిలోకివచ్చింది. కిరణ్‌బాత్రుమ్‌కు వెళ్ళి మొహము కడుక్కొని వచ్చాడు-

వంటింట్లోకివెళ్ళి కాఫీ త్రాగాడు- అరుణ అత్తగారికియిచ్చి తాను తాగింది-

తొమ్మిదిగంటలలోపున "అత్తగారికి సహాయముచేసి ఇద్దరూ భోజనముచేసి ఆఫీసుకువెళ్ళటము" సాయంత్రము ఇంటికిరాగానే రమణమ్మగారు టిఫెన్ చేసి సిద్ధంగావుంచుతారు కాఫీ, టిఫెన్ అయినాక స్నానంచేసి వంటలో సహాయము చేసేది తర్వాత పార్కుకో, కూరలకో బజారు వెడుతుండేవారు.

ఆదివారము "సినిమాకో, షికార్‌కో ఎక్కడికన్నా వెడుతుండేవారు- అరుణ అత్తగారితో గుడికివెడుతుండేది-

ఒకరోజు అరుణకు వంట్లో బాగుండకపోతే ఆఫీసుమానేసింది- రమణమ్మగారు అరుణయిద్దరు నర్సింగ్‌హోమ్‌కి వెళ్ళారు- డాక్టర్ సుమిత్రాదేవి అరుణని పరీక్షచేసి "మీకోడలు గర్భవతి" అని చెప్పింది. రమణమ్మగారికి చాలాఆనందముగా వున్నది"

సాయంత్రము యింటికివచ్చినకిరణ్ అరుణనిచూసి "ఎలావుంది వంట్లో" అన్నాడు- డాక్టర్ దగ్గరికివెళ్ళావా? ఏమన్నారు అన్నాడు! రమణమ్మగారు నీవు తండ్రివవుతున్నావు అని చెప్పింది- అరుణ సిగ్గుపడి అక్కడినుంచి గదిలోకి వచ్చేసింది- అరుణ వెనకాలే వచ్చిన కిరణ్ అమ్మదొంగా నాకు చెప్పకుండా దాచావా! అన్నాడు కిరణ్ అరుణ ఏవేవో వూహలలో తేలిపోతున్నారు- అరుణ "నీవునాకు చెప్పనందుకు పనిష్‌మెంటు ఏమిటోతెలుసా" అన్నాడు-

"ఉహూ నాకుతెలియదు అని తల వూపింది"

చివరికి అరుణపంతమేనెగ్గింది- కిరణ్ లాంటి బాబును కన్నది ప్రభాతసమయ

మున అరుణోదయము అవుతుండగా పుట్టాడు. అరుణ బాబుకు ఏంపేరు పెడదాము అన్నాడు? నీయిష్టము కిరణ్ అంది.

"రవికాంత్" పెడదాము అన్నాడు అందుకు రమణమ్మగారు అరుణకూడ ఒప్పుకున్నారు.

o o o

అక్కా! అక్కా-అని రేఖ పిలుపు విని స్వప్న ఊహలలోంచి ఈ లోకం లోనికి వచ్చిన అరుణల రేఖ పిలుపు విని లేచింది తనకు తీయని ఊహాలతో మధురమైన కలలుకంటు రాత్రి తెల్ల వారింది అనుకుంది. లేచి గబగబ కాల కృత్యాలుచేసుకుని భోజనముచేసి ఆఫీసుకువచ్చింద ఈరోజు కిరణ్ ఆఫీసుకు రాలేదు. కొంచెము లేటుగావస్తాడు అనుకుంది. రాలేదు. ఎందువలన రాలేదో అనుకుంది తన మనస్సు అంతా కిరణ్ మీదే ఉన్నది.

ఆఫీసులో పని అంతా తప్పులు చేసింది. కిరణ్‌మీద ఆలోచనలతో యధాలాపంగా ఆఫీసుపని పూర్తిచేసుకుని 5 గంటలకు బయటకు వచ్చింది. ఇంటికి బయలుదేరింది, కాని "కిరణ్ ఎందువలనరాలేదో కారణము తెలియదు వాళ్ళ యింటికి వెళ్ళిచూద్దాము" అనుకుంది.

"ఎప్పుడోచెప్పిన అడ్రస్సుప్రకారం కిరణ్ వాళ్ళఇంటికి వెళ్ళింది. బయట స్కూటర్ చూసి కిరణ్ లోపలేవున్నాడు అనుకుంది లోపలికి వెళ్ళేటప్పటికి కిరణ్ మంచముమీద పడుకునివున్నాడు. ఇంట్లో రమణమ్మగారు కన్పించలేదు. కిరణ్‌ని లేపుదామని వెళ్ళిన అరుణ వళ్ళు వేడిగా" తగిలేటప్పటికి కంగారు పడి డాక్టరును తీసుకువచ్చి చూపించింది. డాక్టరు ఇంజక్షన్‌చేసి మందులు రాసియిచ్చి రేపువచ్చిచూస్తాను అని వెళ్ళాడు.

అరుణ మందులుతేవటానికి బజారు వెళ్ళి మందులు తీసుకుని షాపునుంచి యింటికి ఫోనుచేసింది"కమలగారికి జరిగినదిచెప్పి రేపువస్తానని చెప్పింది". కిరణ్ యింటిఅడ్రస్ చెప్పింది తల్లికి.

కమలమ్మగారు శేఖర్ రాగానే అరుణ ఫోన్ చేసినట్టుచెప్పి అడ్రస్సు చెప్పింది శేఖర్‌ను కిరణ్ వాళ్ళ ఇంటికి పంపింది

అరుణ శేఖర్‌ను చూసి లోపలికి తీసుకువచ్చింది. తల్లి యిచ్చిన టిఫిన్ బాక్స్ అక్కకి యిచ్చాడు. ఫ్లాస్కులో కాఫీ తెచ్చాడు. యిప్పుడు "ఎందుక శేఖర్ టిఫిన్, కాఫీ త్రాగితే సరిపోతుంది కదా" అంది,

అమ్మ పంపింది నీకు యిమ్మంది అన్నాడు. కిరణ్‌కు అంతకు ముందే మందు వేసింది. "అక్కా నేను కాసేపు యిక్కడ కూర్చుంటాను, నీవు టిఫిన్ చెయ్యి" అన్నాడు.

తప్పదు అనుకుని టిఫిన్ చేసి వచ్చింది, కొంతసేపు అయ్యాక "శేఖర్ నీవు యింటి కెళ్ళు" అమ్మా, రేఖ యిద్దరే వుండాలి నాకు సహాయానికి ప్రక్కన వాళ్ళు వున్నారు అంది. సరే

అని శేఖర్ యింటికి వచ్చేశాడు.

అరుణ డాక్టరు చెప్పిన మాదిరిగానే మందులు వేస్తున్నది. తెల్లవారుజామున 4 గంటలకు కుర్చీలో కూర్చుని నిద్దర తూలుతూ వున్నది. కొంచెము సేపటికి స్పృహ వచ్చి కళ్ళు తెరచిన కిరణ్ "ఎదురుగా వున్న |వాళ్ళను చూసి ఆశ్చర్యపోయాడు. "అ నువ్వా" అనుకున్నాడు. ఇంతలో అరుణ నిద్దరలో తూలి క్రిందపడబోయింది. వెంటనే కిరణ్ అరుణని పడకుండాపట్టుకున్నాడు. తనకి ఎలా ఓపిక వచ్చిందో కిరణ్ కి అర్థం కాలేదు. "అరుణ తననిపట్టుకునేటప్పటికి ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది. కిరన్ తనను పడకుండా పట్టుకుని ఉన్నాడు,

అ సంఘటన ఇద్దరూ మర్చిపోలేక పోయారు" కొత్త అనుభూతి కలిగింది"

"అరుణా। నీకు ఎలా తెలిసింది నాకు జ్వరము వచ్చినట్లు" అన్నాడు.

అరుణ నవ్వుతూ "అ మాసిన గడ్డం పీక్కుపోయిన ముఖము చూస్తుంటే తెలియటం లేదు" అంది.

అరుణని చూసేటప్పటికి కిరణ్ కు శక్తి వచ్చినట్టు అయింది.

వెళ్ళి మంచంముమీద కూర్చున్నాడు. ఎప్పుడు వచ్చావు అరుణా? అసలు మాయిల్లు నీకెలాతెల్సు? అని అడిగాడు, నీవు రెండురోజులనుంచి అఫీసుకు రావటంలేదు; ఎందుకురాలేదో తెలియక చూద్దామని అని వచ్చాను అని జరిగింది చెప్పింది.

"అరుణా నీకు" ఎలా కృతజ్ఞత చెప్పాలో తెలియటంలేదు. "అరుణ అందుకుని" మనలో మనకి కృతజ్ఞతలు ఏమిటి కిరణ్" అంది. అదికాదు అరుణా। నీలాంటి అనురాగమూర్తిని భార్యగా చేసుకోవాలనుకోవటము నాకు ఎంతో ఆనందముగా వున్నది.

"మీఅమ్మగారు లేరా కిరణ్"అంది.

"లేదు. అక్కదగ్గరకి వెళ్ళింది. రెండురోజులలో వస్తానని లెటర్ వ్రాసింది. అన్నాడు బహుశ ఈరోజో, రేపో రావచ్చు. పాల అబ్బాయి వచ్చి పాలు యివ్వగానే తీసుకుని కాఫీ కలిపింది ఇద్దరు కాఫీ త్రాగారు.

కొంత సేపు అయాక డాక్టరు రామారావుగారు వచ్చారు.

కిరణ్ను చూసి "ఎలా వుంది అని పరీక్ష చేశాడు. యిప్పుడు జ్వరములేదు. రాత్రే తగ్గిపోయిందా అన్నాడు నవ్వుతూ. "మా అరుణని చూసేటప్పటికి భయపడి తెల్లవారుజామున తగ్గిపోయింది" అన్నాడు, నిన్న నీ వంటి మీద స్పృహలేదు. అరుణగారు నేను చెప్పినప్రకారము మందులు వేశారు అన్నారు డాక్టరు రావుగారు,

అరుణ కాఫీ తీసుకువచ్చి రామారావుగార్కి యిచ్చింది. అయన మొహమాటపడుతూనే కాఫీ త్రాగేశారు. మందులు ఏమీ అవసరములేదని చెప్పి లైటుగా భోజనము చేయమని వెళ్ళిపోయారు రామారావుగారు. శేఖర్ వచ్చి కాసేపు కూర్చుని వెళ్ళాడు.

అరుణ లేచి యిల్లు సర్ది వంట చేసింది, ఇద్దరూ భోజనము చేశారు. కిరణ్ వాళ్ళయిల్లు పెద్దదే అనుకుంది. "రెండు పోర్షన్‌లు అద్దెకు యిచ్చారు," యింకో దానిలో వీళ్లవుంటున్నారు. దొడ్లో మొక్కలు పెంచారు.

సాయంత్రము అయింది. కిరణ్ వాళ్ళ మొక్కలు అవి అరుణకు చూపిస్తున్నాడు. ఇద్దరూ కాసేపు మొక్కలలోనే కూర్చుని లోపలికి వచ్చారు.

కొంతసేపు అయాక వాకిట్లో ఆటో అగినచప్పుడుకి వాకిట్లోకి వచ్చిందిఅరుణకి ఆటోదిగి లోపలికి వస్తున్నవాళ్ళని చూసి కిరణ్ అమ్మగారు, అక్కయ్య అనుకుంది వాళ్ళుఅరుణనిచూసి ఆశ్చర్య పడిలోపలికి వచ్చారు-వాళ్ళనిచూసికిరణ్ లేచి అరుణను వాళ్ళకు పరిచయము "చేశాడు". వాళ్ళను అరుణకు పరిచయము చేశాడు- మా అక్క "కుసుమ బి.ఏ. వరకుచదువుకుంది. బాబు"అనీల్" పాప"పద్మ"అనిచెప్పాడు- రమణమ్మగారికి, కుసుమకి, అరుణనిచూస్తే మంచిపిల్ల "నెమ్మదస్తురాలు" అన్పించింది- కిరణ్"ఈ అమ్మాయినిచేసుకుంటే సుఖపడతాడు"- అనుకుంది- ఆవిడకి "అరుణనిచూస్తుంటే తన స్నేహితురాలు గుర్తుకువస్తున్నది."

"మీరు ఎక్కడవుంటారు అంది. మీ అమ్మగారిపేరు ఏమిటి?" అంది. ఫలానాచోట వుంటాము అనిచెప్ప మా అమ్మపేరు కమలమ్మ"గారు అంది, ఆవిడకు అనుమానముపోయినా కమల కూతురు అరుణే అనుకుంది-

ఆవిడ వాళ్ళస్నేహాన్ని అరుణకు చెప్పింది- ఇద్దరము ఎప్పుడు ఒకేచోట వుండేవాళ్ళమనీ మీఅమ్మ నేనుఒక కంచములోతిని, ఒకమంచములో పడుకున్నామనీ పెళ్ళిళ్ళుఅయినాకా ఎవరిదారి వాళ్ళది అయింది అప్పటినుంచి యింత మటుకు ఒకళ్ళవిషయాలు ఒకళ్ళకి తెలియవు అంది.

ఆవిడకి "అరుణని చూసిన దగ్గర నుంచి తనకోడలుగా చేసుకోవాలనేనిశ్చయానికి వచ్చింది-

ఇంతలో శేఖర్‌వచ్చాడు- "అరుణ మాతమ్ముడుశేఖర్" అని చెప్పింది- కొంచెముసేపుఅయినాక అరుణా, శేఖర్ వెడతాముఅనిలేచారు "రేపు వెళ్ళచ్చులే అరుణ అంది- లేదండి ఈవేళవెళ్ళాలి" అంది- "అయితే భోజనాలుచేసివెడుదువుగానీ" అంది కిరన్ శేఖర్‌నిఆపుచేశాడు మరీ వెళ్ళిపోతామనీఅంటే బాగుండదు:" అని వుండిపోయారు-

అందరికి భోజనాలువడ్డించి రమ్మని పిలిచింది- భోజనాలు అయిం తర్వాత బయలుదేరారు- అనిల్ పద్మ ఉండిపో అంటిఅంటున్నారు కొంచెము సేపులోనే వాళ్లయిద్దరూ అరుణకు స్నేహితులయ్యారు.

కుసుమకూడ "ఉండిపో అరుణ రెండురోజులు అగి వెళ్ళొచ్చు అంది మళ్ళీ వస్తాను అని బయలుదేరి వచ్చేసారు.

కమలమ్మగారికి రెండురోజులు

అరుణలేకపోతే ఆవిడకి ఏమి తోచ లేదు, అరుణని చూసి రేఖకి. కమలమ్మ గారికి ఎన్నాళ్ళు అయిందో అన్పించింది అరుణకు పెళ్ళి అయితే ఒకళ్ళఇంటికి వెళ్ళాల్సిందేఅనుకున్నారు అవిడ అక్కా నీవు లేకపోతే ఏమీ తోచలేదు, బోర్" కొట్టింది అంది

అరుణ రమణమ్మగారు చెప్పిన మాటలు అన్ని చెప్పింది కమలమ్మగారికి చిన్ననాటి జరిగిన విషయాలు మన స్సులో మెలిసాయి చిన్ననాటి తన స్నేహితురాలు కిరణ్ తల్లి అనుకో గానే ఒక విధమైన తృప్తి ఆవిడలో కలిగింది.

అందరూ పడుకుని నిద్రపోయారు. అరుణకు కిరణ్ వాళ్ళయింటికివెళ్ళటము తను నిద్రపోతూ పడిపోవటమువెంటనే కిరణ్ పట్టుకోవటము, అక్కడవున్న రెండురోజులు మరపురాని మధురమైన రోజులుగా స్మృతిపథంలో నిలిచాయి

తెల్లవారింది, రేఖ తన పనులు చేసుకుని భోజనము చేసి కాలేజీకి వెళ్ళింది. అరుణ అఫీసుకి వెళ్ళింది కమలమ్మగారు శేఖరు భోజనము చేసి కిరణ్ వాళ్ళ యింటికి వెళ్ళారు,

రమణమ్మగారు వాళ్ళని లోపలికి తీసుకువచ్చింది. శేఖర్ వాళ్ళ అమ్మను కిరణ్‌కు పరిచయము చేశాడు. జ్వరము తగ్గినదా! అని కమలమ్మగారుఅడిగారు. తగ్గింది యివాళే భోజనము చేశాను అని చెప్పాడు. శేఖరు, కిరణ్ కూర్చుని మాట్లాడుకుంటున్నారు. కమలమ్మ గారు లోపల మాట్లాడుకుంటున్నారు కుసుమ వీళ్ళ సంభాషణ వింటున్నది, రమణమ్మగారు కమలమ్మగారులమాటలు! పిల్లల పెళ్ళిళ్ళవరకు వచ్చాయి. మా కిరణ్‌కు మీ అరుణనిచ్చి చేస్తే బాగుం టుంది అంది. ఇంతలో కుసుమ అందు కుని బాగుంటుంది ఏమిటి మీరు చేయకపోతే వాళ్ళే చేసుకుంటారు అని అంది, కమలమ్మగారికి తను వింటు న్నది కలా! లేక నిజమా! అన్పించింది

రమణమ్మగారు మాకు కట్నాలు కానుకలు అక్కరలేదు పెళ్ళిసింపుల్‌గా జరిపిస్తే చాలు అంది. కమలమ్మగారు శేఖర్ విషయము చెప్పి "సరళనిచ్చి చేయాలనుకుంటున్నాము అన్నారు,

మరీ మంచిది "రెండు పెళ్ళిళ్ళు ఒకే పందిరిలోచేయవచ్చుఅందికుసుమ.

నెలరోజుల్లో లగ్నాలు వున్నాయి అని శాస్త్రుల్లుగారు చెపితే ఆ లగ్నా నికే పెళ్ళిళ్ళు ఖాయపరిచారు.

కిరణ్ తన పలుకుబడితో రికమెండ్ చేయించి శేఖర్‌కు ఉద్యోగము యిప్పిం చాడు.

కిరణ్, అరుణ మామూలుగా అఫీ సుకు వెళుతున్నారు.

సరళ వాళ్ళ తల్లిదండ్రులు సరళ యిక్కడికే వచ్చారు. పెళ్ళిపనులు అందరూ కలసి చేస్తున్నారు.

అరోజు ఆఫీసులో అందరికీ "ఇన్వి టేషన్సు యిచ్చారు అందరూ ఆత్రపడి చూస్తే దానిలో "కిరణ్, అరుణ అన్న పేర్లు చూసి కొంతమంది యీర్ష్య

# అందము

ప్రసన్నలక్ష్మి

కారుదిగి చుట్టూరాచూస్తు సగర్వంగా నిల్చుంది సునీత. సునీతవంక అందరూ చూస్తున్నారు. తన అందము ఎంతమందిని ఆకట్టుకుంది. ఎంతోమంది తన్ని చూసిప్రేమించారు ఆమెకి కాలేజిలో అందాలా ఊర్వశిఅనేబిరుదు కూడావుంది. తనఅందముచూసి సునీతకిచాలా గర్వం అహంకారము తన అందము చూసిమతి చెడి తనుఏదిఅడిగితే అదిచేస్తారనిఅహంభావము ఎక్కువగా ఆమె మనస్సులో చోటుచేసుకుంది. ఆమెకి గర్వముఎక్కువని అందరు అనుకోవటము తెలియదు. అలాంటి అందము, గర్వము కలిగిన సునీతఒకరోజు చాలాఆశ్చర్యపోయింది. శేఖర్ వరసకి మావ అవుతాడు. అతను సునీతకి కాబోయేభర్త, ఇద్దరు కలసి కారులోవెళుతున్నారు. దారిలో బాగా అసహ్యంగావున్న బిచ్చగాళ్ళని చూసి మొఖము చిట్లించుకుంది సునీత. శేఖర్ మాత్రము కారుఆపి వాళ్ళకి పది రూపాయలనోటు అందించి కారు నడపసాగాడు

శేఖర్ నీకువాళ్ళనుచూస్తువుంటే ఏమి అనిపించటములేదా నాకుచాలా అసహ్యమేసిపోతోంది బాబు.

ఎందుకు వాళ్లు మనలాంటి మనుష్యులే మనము కారులో వున్నాము. వాళ్ళనేలమీదనడుస్తున్నారు. వాళ్ళకి ఇల్లులేదు. మనకివుందిఅనినవ్వసాగాడు- అదికాదు శేఖర్ మాకాలేజీలో వాళ్ళు నేనుచాలా బాగుంటానని అంటారు. మరిమీకళ్ళకి "నేనుఎలా వుంటాను కొంచెముసిగ్గుపడుతుఅడిగింది సునీత" నాకు అద్దంలాంటి నీమనసుఇష్టము సునీ అని ఇంటిముందుఆపాడు కారు. వులిక్కిపడింది సునీత. అతను తనవంక ఆరాధనగా చూడలేదు నీవుచాలా బాగుంటావు దేవత దిగివచ్చిందా! లేకపోతే చావు గీసిన బొమ్మకిప్రాణమువచ్చిందా అని అనలేదు- తనఅందముచూసి ఎలాంటి

---

పడ్డారు. అది వాళ్ళ మ్యారేజ్ ఇన్విటేషన్" అని తెలిసి జ్యోతి చూడను కూడ చూడక మొహమాటానికి తీసుకుని బ్యాగ్‌లో పెట్టింది.

★